క్లుప్తంగా

ఘనంగా వీడ్కోలు సమావేశం



నృత్యం చేస్తున్న విద్యార్థులు

జగిత్యాలరూరల్: జగిత్యాల అర్బన్ మండలం తిప్పన్నపేట గ్రామ శివారులో సూర్యగ్లోబల్ స్కూల్‌లో బుధవారం సాయంత్రం పదో తరగతి విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీధర్‌రావు, డైరెక్టర్లు హరిచరణ్‌రావు, రజితరావు, సుమన్‌రావు, మౌనికరావు, జగన్ రావులు పాల్గొన్నారు.

నిరుపేద బాలికకు ఆపన్నహస్తం



ఫిక్స్‌డ్ డిపాజిట్ పత్రం ఇస్తున్న నాయకులు

మల్యాల: ముదిరాజ్ ఉద్యోగులు నిరుపేద బాలిక పేరిట రూ.50వేలు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి తమ ఉదారత చాటుకున్నారు. మండల కేంద్రానికి చెందిన నిరుపేద సెనవేని నర్సవ్వ –భూమయ్య కూతురు సెనవేని అక్షయ పేరిట ముదిరాజ్ ఉద్యోగులు రూ.50 వేలు బుధవారం మల్యాల పోస్టాఫీసులో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశారు. ఈ మేరకు ఫిక్స్‌డ్ డిపాజిట్ పత్రం బాలిక అక్షయ, తల్లి నర్సవ్వకు అందజేశారు. కార్యక్రమంలో ముదిరాజ్ ఉద్యోగుల విభాగం అధ్యక్షుడు కర్నాల అనిల్, బొజ్జ నర్సయ్య, కీసర జ్యోతి గణేశ్, నీలం రవి, గడుగు రవి, సాయి రఘు, మల్లేశం, మెడబోయిన వేంకటేశం పాల్గొన్నారు.

బోల్‌చెరువు పరిశీలన



చెరువును పరిశీలిస్తున్న అధికారులు

ధర్మపురి: మండలంలోని కమలాపూర్‌లోని బోల్ చెరువు వేసవి ఎండలకు నీరు లేక తాగు నీటికి ఇబ్బందులు పడుతున్నందున మంత్రి కొప్పుల ఈశ్వర్ దృష్టికి తీసుకెళ్లారు. కలెక్టర్‌తో మాట్లాడి ఎస్సారెస్పీ ద్వారా బోల్‌చెరువును నింపారు. ఇట్టి చెరువును బుధవారం మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తమ్మ, కమిషనర్ రమేశ్‌తో పాటు కౌన్సిలర్లు వెళ్లి పరిశీలించారు. పట్టణానికి మంచినీటి సరఫరా అందించే బల్‌చెరువు నింపడంపై వారు హర్షం వ్యక్తం చేశారు. మున్సిపల్ వైస్‌చైర్మన్ రామన్న, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ పేదలకు వరం



చెక్కు అందజేస్తున్న ప్రజాప్రతినిధులు

గొల్లపల్లి: ప్రజా సంక్షేమమే సీఎం కేసీఆర్ లక్ష్యమని, ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికీ ఆదుకుంటున్నారని, సీఎంఆర్‌ఎఫ్ పేదలకు వరమని సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షుడు నేరెల్ల గంగారెడ్డి అన్నారు. ఈ మేరకు మండలంలోని శ్రీరాముపల్లి గ్రామంలో సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను బుధవారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ లబ్ధిదారుల ఇంటికి వెళ్లి చెక్కులు పంపిణీ చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. జెడ్పీటీసీ గోస్కుల జలేందర్, ఎంపీపీ నక్క శంకర్, ఏఎంసీ మాజీ వైస్‌చైర్మన్ గంగాధర్ పాల్గొన్నారు.

మంచిర్యాల సభను విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

కథలాపూర్: రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని 14న మంచిర్యాలలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించే సభను విజయవంతం చేయాలని పార్టీ మండలాధ్యక్షుడు కాయితి నాగరాజు కోరారు. ఈ మేరకు బుధవారం కథలాపూర్‌లో కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. ప్రజాస్వామ్యాన్ని రక్షించాలని, ఏఐసీసీ నేత రాహుల్‌గాంధీకి మద్దతుగా ఉండాలన్న ఉద్దేశంతో మంచిర్యాలలో సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పార్టీ నాయకులు ఎం.డీ అజీమ్, పులి హరిప్రసాద్, మోయిన్ పాల్గొన్నారు.

ఉపాధి బాటలో మహిళా సంఘాలు

- వ్యవసాయానికి అనుబంధంగా కస్టమ్ హైరింగ్ కేంద్రాలు (వ్యవసాయ అద్దె పరికరాల కేంద్రం)
- సారంగాపూర్, బీర్‌పూర్ మండలాల్లో ఏర్పాటు
- రూ.15లక్షలతో ఒక కేంద్రం ఏర్పాటు



సారంగాపూర్ సెర్ప్ కార్యాలయంలో కస్టమ్ హైరింగ్ కేంద్రం

సారంగాపూర్: గ్రామాల్లోని మహిళా సంఘాలు ఆర్థికంగా ఎదుగుతున్నాయి. 2004లో గ్రామాల్లో మహిళా సంఘాల ఏర్పాటుకు దివంగత సీఎం రాజశేఖర్‌రెడ్డి చూపిన చొరవతో, ప్రస్తుతం గ్రామాల్లో మహిళా సంఘాల్లోని సభ్యులు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను వినియోగించుకుంటూ ఆర్థిక స్వావలంబన దిశగా సాగుతున్నారు. చాలా ఏళ్ల నుంచి మహిళలు ప్రతీ గ్రామంలో సెర్ప్ ఆధ్వర్యంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, వరిధాన్యం కొనుగోలు చేయడం, మిల్లులకు తరలించడం, రైతులకు డబ్బులు సకాలంలో అందిస్తున్నారు.

గ్రామాల్లో వ్యాపారం..

గ్రామాల్లో మహిళా సంఘాల్లో సభ్యులు తమ సంఘాల నుంచి బ్యాంక్ లింకేజీ ద్వారా, స్త్రీనిధి ద్వారా రుణాలను పొంది వాటిని సకాలంలో చెల్లించడంతో పాటు, రుణాలు పొందిన సంఘాల్లో మహిళలు కొత్తగా చిరు వ్యాపారాలను నిర్వహించడంతో గ్రామాల్లో మహిళల పాత్ర విస్తరించింది. సారంగాపూర్, బీర్‌పూర్ మండలాల్లో మొత్తం 950 మహిళా సంఘాలు ఉన్నాయి. ప్రతీ సంఘంలో 10 నుంచి 15 మంది మహిళలు సంఘాల్లో సభ్యులుగా కొనసాగుతున్నారు.

రెండు మండలాల్లో కస్టమ్ హైరింగ్ కేంద్రాలు..

ఇప్పటికే బీర్‌పూర్‌లో సెర్ప్ ఆధ్వర్యంలో వ్యవసాయానికి అనుబంధంగా కస్టమ్ హైరింగ్ కేంద్రాన్ని (వ్యవసాయానికి అద్దె పరికరాల కేంద్రం) ఏర్పాటు చేయగా, ఇప్పుడు సారంగాపూర్ మండల కేంద్రంలోని సెర్ప్ ఆధ్వర్యంలో మహిళలతో కస్టమ్ హైరింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ప్రతి కేంద్రానికి మండల సమాఖ్య ద్వారా రూ.15లక్షలు రుణంగా సమకూర్చుతుంది.

రూ.15 లక్షలతో పరికరాల కొనుగోలు..

రూ.15లక్షల రుణంతో కస్టమ్ హైరింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసి వ్యవసాయంలో విరివిగా వినియోగించే ట్రాక్టర్, దానికి ట్రాలీ, దున్నడానికి నాగళ్లు, రోటివేటర్, జంబు, ప్లావు, కలుపు యంత్రాలు, పంటలపై మందులు పిచికారీ చేయడానికి స్ప్రేయర్లు అందుబాటులో ఉంచుతున్నారు. వీటిని గ్రామంలోని వీవోకు, లేదా మొత్తం గ్రామైక్య సంఘానికి అప్పగిస్తున్నారు.

రైతులకు అద్దెకు ఇవ్వడం..

ప్రస్తుత మార్కెట్‌లో రైతుకు ఏ ధరకు గంట చొప్పున ట్రాక్టర్‌తో దున్నుతున్నారు, ట్రాక్టర్‌తో ఇతర పనులు చేయడానికి రైతు నుంచి ఎంత అద్దె తీసుకోవాలి, పవర్ స్ప్రేయర్లు, హ్యాండ్‌స్ప్రేయర్లు ఏ మేరకు రైతు నుంచి అద్దెకు తీసుకుని వారికి యంత్రాలు అప్పగించాలన్న దానిపై నిర్వహించే సభ్యులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. ప్రతినెలా రైతుల నుంచి వచ్చిన అద్దె డబ్బులను వాయిదాల రూపంలో చెల్లించడానికి ఎంత కేటాయించాలి, యంత్రాలకు మరమ్మతు వస్తే ఏం చేయాలి అన్న దానిపై సెర్ప్ సంఘాల్లో మహిళలకు పూర్తిగా శిక్షణ ఇస్తున్నారు.

మంచి నిర్ణయం



కస్టమ్ హైరింగ్ కేంద్రాల ఏర్పాటు ప్రభుత్వం తీసుకున్న మంచి నిర్ణయం. దీని ద్వారా సంఘాల్లోని మహిళలు ఆర్థికంగా ఎదగడమే కాకుండా, రైతులకు తక్కువ ధరలకే అద్దెకు వ్యవసాయ పరికరాలు లభిస్తాయి.

– ముంతాజ్, మండల సమాఖ్య అధ్యక్షురాలు, సారంగాపూర్

మరిన్ని యంత్రాలు తీసుకొస్తాం



రైతులు వ్యవసాయంలో ఆధునిక పద్ధతులు అవలంబిస్తున్నారు. దానికి అనుగుణంగా మార్కెట్‌లో రైతులకు ఏది అందిస్తే లాభసాటిగా ఉంటుందో అలాంటి యంత్రాలను తీసుకువస్తాం. మహిళా సంఘాలకు మంచి గుర్తింపు వస్తుంది.

– రాజయ్య, సెర్ప్ ఏపీఎం, సారంగాపూర్

అంబేడ్కర్ స్ఫూర్తితోనే రాష్ట్రం ఏర్పడింది

- ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు

ఇబ్రహీంపట్నం: అంబేడ్కర్ స్ఫూర్తితోనే రాష్ట్రం ఏర్పడిందని ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు అన్నారు. ఈ మేరకు బుధవారం మండలంలోని తిమ్మాపూర్ తండాలో దాతల సహకారంతో ఏర్పాటు చేసిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా సీఎం కేసీఆర్ సచివాలయం వద్ద 125 ఫీట్ల ఎత్తు గల అంబేడ్కర్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేశారన్నారు. విగ్రహ ప్రారంభోత్సవానికి ప్రతీ మండలం నుంచి ప్రత్యేక బస్సుల ద్వారా 50మంది చొప్పున తీసుకెళ్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఎంపీపీ జాజాల భీమేశ్వరి, తహసీల్దార్ మహేశ్వర్, ఎంపీడీవో ప్రభు, ఎంపీవో కృపాకర్, వైస్ ఎంపీపీ నోముల లక్ష్మారెడ్డి, సర్పంచు జన్ని భాయి, బీఆర్‌ఎస్ యువనాయకులు డాక్టర్ సంజయ్, జాన్సన్ రాథోడ్, అంబేడ్కర్ సంఘం నాయకులు మగ్గిడి వెంకట్‌నర్సయ్య, బట్టు శేఖర్, ఆనంద్, నాయకులు విజయ్, మాజీ ఎంపీపీ నేరేళ్ల దేవేందర్ పాల్గొన్నారు.

దొడ్డి కొమురయ్య పోరాటం స్ఫూర్తిదాయకం

మెట్‌పల్లి: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య పోరాటం స్ఫూర్తిదాయకమని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు అన్నారు. ఈ మేరకు పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద కురుమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొమురయ్య విగ్రహాన్ని బుధవారం ఎమ్మెల్యే ఆవిష్కరించారు. జెడ్పీ మాజీ చైర్‌పర్సన్ తుల ఉమతో పాటు నాయకులు పూదరి సుధాకర్ గౌడ్, లింగంపల్లి సంజీవ్, రమేశ్ పాల్గొన్నారు.

యాదవుల సంక్షేమానికి కృషి

మల్లాపూర్: యాదవుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు అన్నారు. ఈ మేరకు బుధవారం మండలంలోని గొర్రెపల్లిలో యాదవ సంఘం భవన నిర్మాణానికి ఆయన భూమిపూజ చేశారు. గ్రామంలో యాదవ సంఘం భవన నిర్మాణానికి రూ.4లక్షల నిధులు కేటాయించి ప్రొసిడింగ్ పత్రాలు అందజేశారు. అనంతరం స్థానిక శ్రీలక్ష్మీవేంకటేశ్వరస్వామి జాతర ఉత్సవాల్లో పాల్గొన్నారు. జెడ్పీటీసీ సందిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీపీ కాటిపెల్లి సరోజన–ఆదిరెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ కదుర్క నర్సయ్య, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తోట శ్రీనివాస్, సర్పంచ్ కొంపల్లి సరోజన, ఎంపీటీసీ తోట సుజాత–శ్రీనివాస్, ఉపసర్పంచ్ కదుర్క గంగనర్సయ్య, యాదవ సంఘం మండల అధ్యక్షుడు సంగ గంగరాజం, మాజీ సర్పంచ్ కదుర్క రాధ, నాయకులు కాటిపెల్లి ఆదిరెడ్డి, తోట శ్రీనివాస్, ఏలేటి వెంకట్‌రెడ్డి, కొంపెల్లి రాజతిరుపతి పాల్గొన్నారు.

కుక్కల బెడద నియంత్రణకు చర్యలు

ధర్మపురి: రోజురోజుకూ పెరుగుతున్న కుక్కల బెడదను నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్లు మున్సిపల్ కమిషనర్ సీహెచ్.రమేశ్ తెలిపారు. ఈ మేరకు మున్సిపల్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో బుధవారం చైర్‌పర్సన్ సంగి సత్తెమ్మ అధ్యక్షతన నిర్వహించిన అత్యవసర సమావేశంలో పలు విషయాలపై చర్చించారు. ముఖ్యంగా కుక్కలతో పట్టణవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో వాటి కట్టడికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. చికెన్ వ్యర్థాలు ఎక్కడపడితే అక్కడ వేయకుండా సంబంధిత దుకాణాదారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. పట్టణానికి మంజూరైన విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణం నిమిత్తం సర్వే నెంబరు 53లో 10గుంటల స్థలం కేటాయించినట్లు తెలిపారు. వైస్‌చైర్మన్ ఇందారపు రామయ్య, కౌన్సిల్ సభ్యులు, వెటర్నరీ డాక్టర్ రాజేందర్ పాల్గొన్నారు.

అంబేడ్కర్ జయంతి సందర్భంగా రక్తదానం



రక్తదానం చేస్తున్న బీజేవైఎం నాయకులు, కార్యకర్తలు

జగిత్యాలటౌన్: 14న అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని బీజేవైఎం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. బీజేవైఎం రాష్ట్రశాఖ పిలుపు మేరకు నిర్వహించిన సామాజిక కార్యక్రమంలో భాగంగా బుధవారం జిల్లా కేంద్రం ప్రభుత్వ ఆస్పత్రిలోని రెడ్‌క్రాస్ బ్లడ్‌బ్యాంక్‌లో పలువురు నాయకులు, కార్యకర్తలు రక్తదానం చేశారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు పైడిపల్లి సత్యనారాయణరావు, బీజేవైఎం నాయకులు పవన్‌సింగ్, చింత అనిల్, అరుణ్‌యాదవ్, బోదనపు వినీత్, నిఖిల్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే లక్ష్యం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్

రాయికల్: 'మీరు నేను'తో సమస్యల పరిష్కారమే లక్ష్యం అని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు. ఈ మేరకు మండలంలోని ఒడ్డెరకాలనీ, కొత్తపేట గ్రామంలో బుధవారం రాత్రి 'మీరు నేను' కార్యక్రమంలో పల్లెనిద్ర కార్యక్రమం చేపట్టారు. గ్రామంలో తిరుగుతూ అందరి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఒడ్డెరకాలనీలో రూ.6కోట్లతో, కొత్తపేటలో రూ.33కోట్లతో గ్రామాల్లో సంక్షేమ కార్యక్రమాల కింద ఖర్చు చేసినట్లు పేర్కొన్నారు. అనంతరం కొత్తపేటలో పల్లెనిద్రలో పాల్గొన్నారు. సర్పంచులు వెంకమ్మ, రాజేశం, ఎంపీటీసీ శ్రీనివాస్, నాగాలయ కమిటీ చైర్మన్ ప్రవీణ్, పార్టీ మండల అధ్యక్షుడు కోల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి తలారి రాజేశ్, యూత్ అధ్యక్షుడు వెంకటేశ్‌గౌడ్ పాల్గొన్నారు.

సమీకృత మార్కెట్ నిర్మాణాల పరిశీలన

జగిత్యాలఅగ్రికల్చర్: జిల్లా కేంద్రంలోని జగిత్యాల మార్కెట్‌యార్డులో నూతనంగా రూ.4.5కోట్లతో నిర్మిస్తున్న సమీకృత మార్కెట్ నిర్మాణాలను బుధవారం ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ పరిశీలించారు. పెరుగుతున్న జనాభా అవసరాల మేరకే సమీకృత మార్కెట్ నిర్మిస్తున్నామని పేర్కొన్నారు. కమిషనర్ డాక్టర్ నరేశ్, కౌన్సిలర్ సమిండ్ల వాణి, డీఈ రాజేశ్వర్, నాయకులు శ్రీనివాస్, చిక్కుల భూమయ్య, జంబర్తి శంకర్, ఖలీమ్, మల్లేషం పాల్గొన్నారు.

కంటిచూపు కాపాడుకోవాలి

జగిత్యాల: కంటి చూపుపై ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా కంటిచూపు కాపాడుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ అన్నారు. ఈ మేరకు బుధవారం పావని కంటి ఆస్పత్రి, ఆపి రోటరి క్లబ్ ఆధ్వర్యంలో 8 మందికి ఉచితంగా ఎమ్మెల్యే కంటి ఆపరేషన్లు చేశారు. అనంతరం ఉచితంగా కంటి అద్దాలు అందజేశారు.

గ్రంథాలయంలో కవితాగానం



కవితాగానం చేస్తున్న కవయిత్రులు

జగిత్యాలటౌన్: అంబేడ్కర్ జయంతి వేడుకలను పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంలో బుధవారం కవి సమ్మేళనం నిర్వహించారు. ఈ కవి సమ్మేళనాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డా.గొల్లపల్లి చంద్రశేఖర్‌గౌడ్ జ్యోతి వెలిగించి ప్రారంభించారు. 50మందికి పైగా కవులు, కవయిత్రులు హాజరై కవితాగానం వినిపించారు. అనంతరం సాహితీవేత్తలను ఘనంగా సన్మానించారు. గుండేటి రాజు, డాక్టర్ బూర్ల చంద్రశేఖర్, అయిత అనిత, మద్దెల సరోజన, మీనాక్షి, శకుంతల, నమిలకొండ సాకేత, ములస్తం లావణ్య, లక్కరాజు శ్రీలక్ష్మి, కల్లెపెల్లి సరళ, మద్దెల ప్రభాకర్, రుద్ర మాణిక్యం, డా.శ్యాంసుందర్, తుమ్మనపెల్లి రఘువర్మ పాల్గొన్నారు.

కార్యదర్శుల నాలుగేళ్ల సర్వీస్ పూర్తి



వేడుకల్లో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు

గొల్లపల్లి: జూనియర్ పంచాయతీ కార్యదర్శులు ఉద్యోగంలో చేరి నాలుగేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా గొల్లపల్లి మండల పరిషత్ కార్యాలయంలో వేడుకలు జరుపుకున్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో నవీన్‌కుమార్, ఎంపీపీ నక్క శంకర్, జెడ్పీటీసీ జలేందర్ పాల్గొన్నారు.

ఉపాధికూలీల సంఖ్య పెరగాలి

సారంగాపూర్: ప్రతీ గ్రామంలో ఉపాధి పనుల్లో కూలీల సంఖ్య పెరగాలని అధికారులు సూచించారు. ఈ మేరకు బుధవారం సారంగాపూర్ మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లతో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. ప్రస్తుతం మండలంలో పనులకు హాజరయ్యే కూలీల సంఖ్య వెయ్యి మాత్రమే ఉందని, ఇది 2వేల వరకు చేరేలా ఫీల్డ్ అసిస్టెంట్లు గ్రామాల్లో కూలీల వద్దకు వెళ్లి ఉదయం 6గంటల వరకే పనులకు రావాలని సూచించాలని ఆదేశించారు. ప్రతిరోజూ కూలీ రూ.274 ఉంటుందని వారికి వివరించారు. సమావేశంలో ఎంపీడీవో రాజేంధర్, ఎంపీవో శశికుమార్‌రెడ్డి, ఏపీవో గంగాధర్ ఉన్నారు.

ఇంటింటికీ సీపీఐ యాత్ర జయప్రదం చేయాలి



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

కోరుట్ల: కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ 14 నుంచి ఇంటింటికీ సీపీఐ ప్రజాపోరు యాత్రను విజయవంతం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శులు చెన్న సురేశ్, చెన్నా విశ్వనాథం కోరారు. ఈ మేరకు పట్టణంలోని సి.ప్రభాకర్ భవన్‌లో బుధవారం సీపీఐ ప్రజాపోరు యాత్ర పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలతో పాటు ఎరువులు, పత్తి విత్తనాల ధరలు పెంచి సామాన్యుని నడ్డి విరుస్తోందని ఆరోపించారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో అడ్డదారిలో అధికారంలోకి రావటానికి బీజేపీ ప్రయత్నిస్తోందని విమర్శించారు. సీపీఐ జిల్లా నాయకులు సుతారి రాములు, పట్టణ కార్యదర్శి ఎం.రాధ, నాయకులు రామిళ్ల రాంబాబు, ఎండీ ఉస్మాన్, గణేశ్, దేవదాస్ పాల్గొన్నారు.

వైభవంగా వేంకటేశ్వరస్వామి కల్యాణం



కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

ఇబ్రహీంపట్నం: మండలంలోని వర్షకొండ గ్రామంలో వేంకటేశ్వరస్వామి ఆలయంలో బుధవారం శ్రీలక్ష్మీవేంకటేశ్వరస్వామి కల్యాణం అర్చకులు చక్రపాణి మాధవచార్యుల ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. కాంగ్రెస్ కోరుట్ల నియోజకవర్గం ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు, క్రిష్ణారావు స్వామివారిని దర్శించుకొన్నారు. ఎంపీపీ జాజాల భీమేశ్వరి, వైస్ ఎంపీపీ నోముల లక్ష్మారెడ్డి, సర్పంచ్ దొంతుల శ్యామల, ఉపసర్పంచ్ లక్ష్మణ్, ఎంపీటీసీ పొనకంటి వెంకటి, వీడీసీ అధ్యక్షులు దోమకొండ చిన్న రాజన్న, సభ్యులు ధనుంజయ్, ప్రేమ్‌కుమార్, శ్యామ్‌కుమార్, చిన్నయ్య, శ్రీనివాస్, దేవయ్య, అర్చకులు దివాకరచార్యులు, భానుచార్యులు, ప్రవీణ్‌శర్మ, మోహన్‌శర్మ, అన్వేష చారి, నాయకులు మామిడి సురేశ్‌రెడ్డి, తుక్కారం తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్‌గా రమేశ్

మెట్‌పల్లి: మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్‌గా పట్టణానికి చెందిన న్యాయవాది బక్కూరి రమేశ్‌ను నియమిస్తూ ఉన్నతాధికారులు బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ పదవిలో ఆయన మూడేళ్లు ఉండనున్నారు. ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావుకు రమేశ్ కృతజ్ఞతలు తెలిపారు.

అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి



కరపత్రం ఆవిష్కరిస్తున్న నాయకులు

కోరుట్ల: పట్టణంలోని కొత్త బస్టాండ్ వద్ద గల అంబేడ్కర్ విగ్రహం వద్ద అంబేడ్కర్ జయంతి వేడుకల కరపత్రాన్ని సంఘం నాయకులు బుధవారం ఆవిష్కరించారు. ఉత్సవ కమిటీ జిల్లా కన్వీనర్ కాయితి శంకర్ మాట్లాడుతూ అంబేడ్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఆల్ ఇండియా అంబేడ్కర్ యువజన సంఘం డివిజన్ అధ్యక్షుడు ఉయ్యాల శోభన్, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు మ్యాదరి శ్రీహరి, వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు కాయితి శ్రీనివాస్, కవి, రచయిత రాస భూమయ్య పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

✦ జయంతి ఉత్సవాలకు తరలిరండి

కథలాపూర్: అంబేడ్కర్ జయంతి ఉత్సవాలు 14న జగిత్యాలలో నిర్వహిస్తున్నామని, ప్రజలు అధిక సంఖ్యలో తరలిరావాలని అంబేడ్కర్ జయంతి ఉత్సవాల కమిటీ కన్వీనర్ కాయితి శంకర్ కోరారు. ఈ మేరకు బుధవారం కథలాపూర్‌లో అంబేడ్కర్ సంఘాల నాయకులతో సమావేశమయ్యారు. నాయకులు ఉయ్యాల శోభన్, మ్యాదరి శ్రీహరి, కాయితి నాగరాజు, తెడ్డు శేఖర్, ఎం.డీ అజీమ్, బాలె ఇస్తార్, గణేశ్ పాల్గొన్నారు.

✦ 14న గురుకుల నమూనా ప్రవేశ పరీక్ష

మెట్‌పల్లి: మండలంలోని మేడిపల్లి గ్రామ పంచాయతీలో 14న అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకొని గురుకులాల్లో ఐదో తరగతి ప్రవేశానికి సంబంధించిన నమూనా పరీక్షను నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ పీసు తిరుపతిరెడ్డి బుధవారం తెలిపారు. ఆన్‌లైన్‌లో ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు 98490 89343 నంబర్‌కు ఫోన్ చేసి పేర్లు నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు.

✦ పల్లెప్రగతి పనుల పరిశీలన

కథలాపూర్: మండలంలోని చింతకుంట గ్రామంలో పల్లెప్రగతి పనులను మండల ప్రత్యేకాధికారి వెంకటేశ్వర్‌రావు బుధవారం పరిశీలించారు. వేసవికాలంలో గ్రామాల్లో తాగునీటి సమస్య రాకుండా సర్పంచులు, కార్యదర్శులు దృష్టిసారించాలన్నారు. ఉపాధిహామీ పనులను పరిశీలించారు. ఎంపీడీవో జనార్దన్, ఈసీ లక్ష్మయ్య ఉన్నారు.

✦ కంటివెలుగు సిబ్బందికి సన్మానం

రాయికల్: మండలంలోని కుమ్మరిపెల్లి గ్రామంలో కంటివెలుగు శిబిరం బుధవారం ముగిసింది. కంటి వెలుగు డాక్టర్, నరేంద్ర, హెచ్‌ఈవో శ్రీనివాస్, సిబ్బంది సునీత, ఉమ, హేమలత, ప్రశాంతకుమారి, లత, ఆశా కార్యకర్తలను సర్పంచ్ చింతలపెల్లి స్వప్న, ఎంపీటీసీ దొంతి నాగరాజు సన్మానించారు. ఉపసర్పంచ్ బొంగు రాజు, కార్యదర్శి గీతారాణి పాల్గొన్నారు.

✦ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత

మల్లాపూర్: ప్రజా సంక్షేమాన్ని విస్మరించి, పెట్టుబడిదారులకు కొమ్ముకాస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని పీసీసీ డెలిగేట్ సభ్యుడు, నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు అన్నారు. ఈ మేరకు బుధవారం మండలంలోని గొర్రెపల్లిలో నిర్వహించిన జాతర ఉత్సవాలలో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎనిమిదేళ్లలో కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వాలు ప్రజలకు చేసిందేమీ లేదని దుయ్యబట్టారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలకు మంచిచేసే కాంగ్రెస్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ధర్మపురి ఆలయ కమిటీ మాజీ చైర్మన్ జువ్వాడీ కృష్ణారావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పూండ్ర శ్రీనివాస్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పోతు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా లక్ష్మీవేంకటేశ్వరస్వామి కల్యాణం



ఆలయం వద్ద భక్తుల సందడి

మల్లాపూర్: మండలంలోని గొర్రెపల్లి శివారులో గల శ్రీలక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయంలో బుధవారం కల్యాణం, జాతర ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. అనంతరం గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తహసీల్దార్ రవీందర్, ఎంపీడీవో జగదీష్, సర్పంచ్ కొంపెల్లి సరోజన, ఎంపీటీసీ తోట సుజాత, ఉపసర్పంచ్ కదుర్క గంగనర్సయ్య, పంచాయతీ కార్యదర్శి బాలచందర్, ఏఎంసీ మాజీ చైర్మన్ కదుర్క నర్సయ్య, మాజీ సర్పంచ్ కదుర్క రాధ, నాయకులు ఏలేటి వెంకట్‌రెడ్డి, కొంపెల్లి రాజతిరుపతి, తోకల శ్రీనివాస్, కొడిమ్యాల రాజేందర్, విజయ్ పాల్గొన్నారు.